జనం కోసం..
అక్షర సమరం

# ఇదీ సంగతి

సంపుటి: 3 - సంచిక: 243 | 29 ఏప్రిల్ 2025 | మంగళవారం | 4 పేజీలు




# భానుడి భగభగ..!

◆ జిల్లాలో మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్న రోడ్లు ◆ జాగ్రత్తగా ఉండాలంటున్న వైద్య నిపుణులు

(నిజామాబాద్ ప్రతినిధి, ఇదీ సంగతి)

నిజామాబాద్ జిల్లాలో భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు.. రెండుమూడు రోజుల క్రితం అకాల వర్షానికి చల్లబడ్డ వాతావణం నేడు నిప్పుల కుంపటిని తలపిస్తోంది. దీంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. అత్యధిక పగటి ఉష్ణోగ్రతలు నమోదు అయినట్టు అధికారులు చెప్తున్నారు. జిల్లాలో ఉదయం 9 గంటల నుండే భానుడి ప్రతాపం మొదలవుతోంది. సాయంత్రం 5 గంటలైనా కాలు బయటపెట్టలేని పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా నెలకొన్నాయి. భానుడు ప్రతాపం చూపిస్తుండంతో ఎండలు మండుతున్నాయి. ముఖ్యంగా జిల్లా కేంద్రంలో మధ్యాహ్నం రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. జనం ఎండలకు తాళలేక ఇళ్లలో నుంచి బయటికి రావడం లేదు. జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయికి చేరుకున్నాయి. వాతావరణంలో నాలుగు రోజులుగా అనూహ్య మార్పులు చోటు చేసుకుం టున్నాయి. దీంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. రానున్న వారం రోజుల్లో ఎండ తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. నిత్యం ప్రయాణికులతో కిటకిటలాడే బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు మధ్యాహ్నం జన సంచారం లేక బోసిపోతున్నాయి. సాయంత్రం 6 దాటినా ఎండ తీవ్రత తగ్గడం లేదు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు.

# సిద్ధులగుట్టపై చిరుత కలకలం

-జిల్లా కలెక్టర్, అటవీశాఖ అధికారులతో మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

(ఆర్మూర్, ఇదీ సంగతి)

ఆర్మూర్ పట్టణంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సిద్దుల గుట్టపై చిరుత పులి సంచారం తీవ్ర కలకలం సృష్టించింది. సిద్ధులగుట్టపై చిరుతపులి సంచరిస్తున్నట్లు గమనించి న కొందరు ఆ దృశ్యాన్ని వీడియో తీసి సోషల్ మీడి యాలో షేర్ చేశారు. దీంతో భక్తులు తీవ్ర ఆందోళనకు లోనవుతున్నారు. దీనిపై స్పందిం చిన బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా అటవీశాఖ అధికారులతో మాట్లాడి తగు చర్యలు



తీసుకోవాలని కోరారు. అధికార యంత్రాంగం తక్షణమే స్పం దించి చిరుతపులి కదలికలు కని పెట్టా లని, పులిని బంధించి అడవిలో వదిలే లా చర్యలు తీసుకుని భక్తులకు రక్షణ కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా చిరుతపులి సంచారంపై సంబం ధిత అధికారులు ప్రకటన చేసే వరకూ సిద్దులగుట్టపై భక్తులు అప్రమ త్తంగా ఉండాలని జీవన్‌రెడ్డి సూచించారు.